# గోడవిరిగిన నూయి

ఆ వూరికి ఎన్నాళ్లుగానో రోడ్డు రోడ్డు అని పలవరించగా తుదకు మొన్న మొన్నను ఒక ఎన్నికల సందర్భంలో తాలూకా బోర్డువారు ఒక పక్కా రోడ్డు వేయించారు. ఆరోడ్డు పొడుగు అంతా కాలినడక ఒకమైలు. కాని రోడ్డుపడిన తరువాత ఊళ్లో ప్రజలు పంచవర్ష ప్రణాళిక క్రింద వేసికొన్న రోడ్లులు ఇరవై నాలుగట. ఫోటోలుకూడా చూపించారు, ఆమట్టిపోసి వాళ్లవి, ఆ పోయించేవాళ్లవి అవీ ఇవీని. మరిన్ని నూతనంగా వెలిసిన పంచాయితీ బోర్డువారు ఊరియొక్క కోనేటిని పరిశుభ్రంగా ఉంచించుము, వీథులను విశాలము చేసి తుడిపించుము "మంచి గ్రామం అది" అని అనిపిస్తూ వున్నారు. ఊరు కలకల లాడుతూ జనమయమై పొలంమయమై ఎప్పుడూ కనబడుతూ వుంటుంది. ఆప్రజలది అంతా కాయకష్టమేనని నా వూహ! వంకాయలు కాపిస్తారు; దుంపతీగ పాకిస్తారు. చెఱుకుతోటలు వేస్తారు. మరి వరిసాగు విరివిగా కావిస్తారు. ఊరు చుట్టూ కొండలు, ఊరికి దరిదాపులో పంట చెరువులు, అక్కడక్కడ కేళనాళీమామిడులు, కొబ్బరిచెట్లు అరటిచెట్లు చెప్పక చెబుతూవుంటాయి ఊరు అందమైన ఊరని. అయితే నా ప్రశ్న చక్కగా పక్కరోడ్డు విడిచిపెట్టి ఒక్కొక్కప్పుడు ప్రజ అడ్డంగా నడతారు. ఏమనిః?"

నేను మొదట్లో రోడ్డుమ్మట ఆ ఊరినుంచి మరోవూరికి నడదామని బయలుదేరాను గాని, ఒకతోటనుంచి ఒక బరువు కావడితో ఒక చాకలి రోడ్డుదిగి నడవడం చూచాను. మరి వానివెనకాలే పగడాల పేరు మెళ్లోను, చేతుల్లో వెండి మురుగులు తళతళ లాడుతూంటే నెత్తిమీద ఒక వంకాయలతట్ట తట్టమీద తక్కెడ పెట్టుకుని ఒక అమ్మ కూడా రోడ్డు దిగడం చూచాను. మరిన్ని వారి కెదురుగా పాఠశాల బాల బాలికలు పుస్తకాలతోను పలకలతోను రావడం చూచాను. అలాకూడా ఒక దారి ఏర్పడిందకాబోలు అని అనుకున్నాను. నేనున్నూ రోడ్డుదిగి ఆ అడ్డదారి ఏమిటో తెలుసుకుందామని పయనమయ్యాను.

కొంతదూరం వెళ్లేసరికి, అటుగా గెంతు మాగు మళ్లు, కోసి వేసినవి, ఇంకా వరి మోళ్లు కాలి క్రింద పడి నలుగుతూ వున్నవి, దాటుకుంటూ పోయేసరికి, దారి కిటూ అటూ చిల్లబడి, ఎదిగి పసుపు పచ్చగావూచిన జనుం కానవచ్చింది. మరిన్ని సూర్యుడు ఆ సమయారుణబింబమై, నీరెండను ఈ జనుంపూతకు ఎర్రగా కొసుబంగారపు పూత పెట్టే మాదిరిగా కానవచ్చాడు. దూరాన్నే కొండలు ఎఱ్ఱబారి రంగితో చేయబడ్డ కలకేరేఖలై కాలనుల్ను కాపరచ సాగాయి. అక్కడో పిట్ట అక్కడో పిట్ట, పేరులు నాకు బోధపడలేదు గాని, కిచ కిచ మంటూ తమ కులాయాలు చేరుకుంటూ వున్నాయి. ఆ చేలో ఆ దారినే నడిచేజనం చెప్పుకునే ఊసులుకూడా ఎదో భాష అని అనిపించలేదు. అదో ఘోషలా వినవచ్చేది. మళ్లీ దూరమయ్యేది. అంటే ఇటూ అటూ ఆ అడ్డదారిని జనంయొక్క సందడి ఆజనంయొక్క మార్పుదలనుబట్టి మాఱుతూ ఏమి భాషో అని అనుకునేటంత అస్పష్టంగా వుంటేది. నడిచేజనం తెలిసినా వారనుకొనే మాటలు తెలిసేవి కావు.


## కవికొండల వెంకటరావు

ఆ జనుంచేను ప్రక్కనే ఒక పెద్ద తుప్పనూర్పబడుతూ వుంది. ఆ తుప్పనూర్పును సందడికూడా ఉత్సాహంగానే వుంది కాని అదికూడా అస్పష్టమే! దూరానికి గడ్డి, ధాన్యం, గొడ్లు, పాలేళ్లు, యజమాని, కళ్లం, అన్నీ గోచరింపులే! అయినా వాళ్లు కేకేసే కేకలుగాని అదలింపులు గాని ఇవీ అనిమనం వేర్పాటుగా విమర్శించ లేము.

మీద ఎలావున్నా ఇదంతా చూడగా చూడగా ఒకటేమాత్రం సత్యం అని అనిపించింది. మనిషి గావించే మార్పుల వల్లనే ప్రకృతి నానాటికీ అందగించగలదని, ఈ కలిగించేమార్పులుఅన్నీ మానవుడు తనభోజనానికనే చేసుకుంటాడని, వినాబోటి గాకో ఊరికే చూస్తూవుంటూ ఆనందిస్తాడని అనిపించింది.

అలా అనుకొంటూ వుండగా ఒక విచిత్ర సంఘటన తటస్థించింది. అదియిది. నే నన్న జనపచేలో తూర్పువైపుగా ఒక మామిడిచెట్టు, పూతబలిసి అక్కడక్కడ గోళీకాయలంత లేత కాయలు కాసింది కనిపించింది. "అప్పుడే మామిడిచెట్లు కాయలు కాసేశా" అని అనుకున్నాను గట్టిగా. నే ననుకొన్నది విన్నాడో ఏమో నా వెనక నుంచి నడిచివచ్చే ఒక ఎముకలాటి గోంగూరగంప మోసికొంటూ అన్నది "మరి కోరుకొండ తీర్థానికి కోడిగుడ్లు అంత అవుద్దండీ" అని. నే వెనక్కు తిరిగి ఆమెకు దారియిస్తూ, ఆ కాలంలో మాసం మాఘమాసముగా గుర్తిస్తూ మరి ఇల్లాళ్లే కోరుకొండతీర్థము అని తెలుసుకొన్నవాళ్లైనట్టూ పరకాయించాను. మరి ఆ ఒక్క మామిడిచెట్టేగాని ఆ పొలాల్లో వేరెచెట్లు లేవు. అదిఅటుకు రోడ్డు లేనప్పుడు, చిన్నగా కోరుకొండను చూచుకుంటూ నా గ్రామం నుండి కోరుకొండ గ్రామంకు నేను నడచి వెళ్లినదారి అదీ ఏమైనదా అని తిలకించాను. ఆరోజుల్లో ఆదారిని 'నడిందారి' అని అనేవాళ్లు. మరిన్ని సరిగా కొన్ని మామిడిచెట్ల సందునుండి వుంటేది ఆదారి. ఆమామిడిచెట్లుకూడా ముది మామిడిచెట్లుగావుండి


రొమ్ము దగ్గు




దగ్గులు, జలుబులు, గొంతు పుండ్లు, బ్రాంకైటిస్, ఇన్ఫ్లుయెంజా మొదలగునవి ప్రమాదకరమైనవి-శ్వాస విరోధాలు వచ్చినటిని పెప్సులో తొలగించండి. పెప్సు ఉద్యానవన విశ్వాసాలను ముందరకే మొదర్పుతుంది. పెప్సులోని అమూల్యమైన ఔషధ సారములు రొమ్ము, ఊపిరి తిత్తుల అంతర్భాగాల లోనికి పోగలుగుతాయి. అందువల్లనే పెప్సు సత్వరంగా దగ్గులను నివారించి, మంటను అరికట్టుతుంది. హానికరమైన క్రిములను సంహరించి, ఊపిరితిత్తులకు గొంతుకకు ఉపశమనం కలిగిస్తుంది. పెప్సు-నాణ్యమైనదని వైద్యులు సిఫారసు చేస్తారు.



పెప్సు సేవించండి.

PEPS

క్రిమి సంహారకరమైన గొంతు, రొమ్ము బిళ్లలు.

మద్రాసు సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, పార్కు టౌన్ మద్రాసు-3.

# ★ గోడవిఱిగిన నూయి ★

బదనిక బలిసివుంటేవి. ఇప్పుడవన్నీ కొట్టి వేయబడ్డాయి కాబోలు అని కొంచెం విచారంతో పక్కకు తొలిగాను.

ఆ పక్కకు తొలగడంతో జనప చేలో వున్న మామిడిచెట్టు దిక్కుగా చేలోకి అడుగువేశాను. అడుగువేసిన తక్షణం అడ్డదారిని వదిలివేశాను. పువ్వులు, ఆ మొక్కలివి, చిఱుగాలికి అల్లల్లాడుతూ నా మీద కొరగినట్టయినాయి. నేనున్ను ఏ దారినీ నడవకున్నా ఏదో దారినే ఉన్నట్టు మైమఱచిపోయాను. అలా అలా ఆ కనిపించిన మామిడిచెట్టువంక కింకొ అడుగులు వేశాను. మామిడిచెట్టును తిలకించాను. మఱేన్నీ దాని కింద ఒక నూయికూడా ఉంది. అది అసలు కట్టునుయ్యేగాని నేడు పాడు పెట్టబడి, ఎంచేతో, గోడ కొంతభాగం పడిపోయి నేలమట్టంగా నిలిచివుంది. నీరుమాత్రం ఊబుకుతూవుంది. ఆ నీరు వుండడం చేత పైని మామిడిచెట్టు, ఆ మామిడిచెట్టు ఆకులు పువ్వులు కాయలు, గాలికి తొలగినప్పుడల్లా నింగీ ప్రతిఫలించేవి.

నే నన్నూ ఆ నూతిని మిగిలివున్న గోడను ఒకప్పుడు అనుకొంటూ, పైనిగల చెట్టువంకకు చూచేలో చెట్టునుండి ఒక ఎంటి నూతిలోకి వ్రేలాడివుంది. "ఎందుకో ఆ వంటి?" అని నేను అనుకునేలో యజమాని ఆ నూతివద్దకు వచ్చాడు. యజమాని నేను అన్యోన్యం ఆ వఱకు ఎఱిగి వున్న వాళ్లమే! "మీదా ఈ నూయి?" అన్నాను. "అవునండీ! తమరిలా వచ్చారేం? దారితప్పలేదుకదా? చేనడ్డముగా దారులేండి!" అన్నాడు. మఱి నే జవాబు చెప్పకుండానే ఇంకో అన్నాడు అతగాడు "ఆ నూర్పువరి కుప్ప, ఈ కాసిన మామిడిచెట్టు ఈ పంపు ఇవన్నీ మాదేను!" అన్నాడు.

"ఈ నూయి?" అని అడిగాను. "ఇది మాదేను." అన్నాడు. "అయితే నూయి చాలా పురాతనపునుయ్యిగా తోస్తూవుందే! గోడకూడా కొంత కొంత పడిపోయి ప్రజలకు అనర్థదాయకంగావుంది!" అన్నాను.

"ప్రజల్ని, నా చేనడ్డముడి, ఎవరైనా ఈలా రమ్మన్నానా?" అన్నాడు మహాశ్రుడై. "రమ్మనమన లేదు గాని, వస్తాగు నాలాగు" అని అన్నాను చిరునవ్వు నవ్వుతూ. "అందుకే ఒక గడ్డివెంటి చెట్టునుండి వ్రేలాడ గట్టించింది. ఎవరైనా ఈ నూతిలో పడిపోతే దానమ్మటే పైకెక్కిపోవడానికి" అని అన్నాడు కోపమంతా పోగొట్టుకున్నవాడై ఆయజమాని.

"ఒకవేళ ఎవరైనా మామిడికాయల కోసం చెట్టెక్కి కొమ్మతోను ఆ వెంటీకూడా తెగ నూతిపడితే?" అని నేను ప్రశ్నించాను. "ఆ అపాయం ఎప్పుడూ వుంది. నూతి గోడ పడిపోయినంత మాత్రాన్నే అదిరాదు. ఇంతకూ ఈ నూయి దానంతటది కప్పడేదాకా, ఈ మామిడి చెట్టుకు అవసరమేమోనని ఇలా వదిలేశాను. మామిడిచెట్టే, నూతిగోడ పాడి పాడి అయ్యేలోగా, పుల్ల విరిగిపోతే తగువేలేదు." అన్నాడు. "అవునులెండి. ఏదీ శాశ్వతం కాదు. కాని ఉన్నతకాలం నూయి నూతి ప్రక్కన చెట్టు పుణ్యయ్యాడం మంచిదే." అని నేనని యజమానినుండి సెలవుతీసికొన్నాను.

మఱి నాలుగడుగులు ఆ చేలోనే అడ్డంగా తూర్పుకు వేశాను. రోడ్డు తగిలింది. అడ్డదారిని చేరుకొన్న జనంకూడా ఆ రోడ్డునే నడుస్తున్నారు. "అయ్యగారూ! తమరు రావడం ఆలస్యమైందేమండి?" అని నన్ను వారు అడిగారు. నేనున్నూ జరిగిందంతా చెప్పాను.

"అసలా కుప్ప నూర్పాక ఈ జనం కోసాక మరెవ్వరూ చుట్టుప్రక్కల వుండరు. ఈ పొద్దుకాబట్టి మీకు యజమానిగారు కనిపించారు. ఆయనరారు ఆయన పాలేళ్లురారు ఇలా! దాగే పోయేవాళ్లు ఒక్కొక్క ఇటుకే ఆ నూతిగోడను ఊడదీతకి ఆ మామిడికాయలు కొట్టుకుంటూ వుంటారు. ఇదీ దాని వృత్తాంతం." అని చెప్పారు.

"గడ్డివెంటి?" అన్నాను. "గడ్డివెంటి అన్నదికూడా ప్రజలు పన్నిన పన్నాగమే. పాలేళ్లంతాపోగై ఒక గడ్డి వంటి మట్టి వ్రేలాడగట్టారు ఆ మామిడిచెట్టుని. ఈపొద్దు కుప్పనూర్పుడైపోతే రేపు అగ్గిపుల్లతో దాన్ని అంటించి పారేస్తారు." అన్నారు. "నీళ్లలాగే వుంటాయి కాయ లలాగే వుంటాయి!" అన్నాను. "నీళ్లూ కాయలూ అన్నమాటేం? నూతిలోకి చూచేవాళ్ల నీడలుకూడా అలాగే వుంటాయి. అవి ఎన్నటికీ తగులడవు." అన్నారు.

మేమున్నూ రోడ్డుచివర అవలియూగు చేరుకున్నాము. ★